29.02_Thur-Tharanam 1-8.qxd 2/28/2024 6:35 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**గురువారం** ఫిబ్రవరి 29 2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - బహళ పక్షంతిథి:పంచమి రా2.25 వరకువారం:గురువారం(బృహస్పతివాసరే) నక్షత్రం:చిత్ర ఉ7.34వరకుయోగం:వృద్ధి మ3.17 వరకు కరణం:కౌలువ మ1.45 వరకు తదుపరి తైతుల రా2.25 వరకువర్జ్యం:మ1.34 -3.17దుర్ముహూర్తము:ఉ10.16 - 11.03మరల మ2.55 - 3.42అమృతకాలం:రా11.52 - 1.35రాహుకాలం:మ1.30 - 3.00 యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 154 వైఎస్ఆర్/కడప గురువారం 29 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 154 YSR/KADAPA Thursday, 29 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# స్మగ్లింగ్ రాకెట్‌ను ఛేదించిన భారతనేవీ.

### . గుజరాత్ తీరంలో 3,300 కేజీల డ్రగ్స్ స్వాధీనం

ఇంటర్నెట్‌డెస్క్ ఫిబ్రవరి 28 (తరణం బ్యూరో): అరేబియా సముద్రంలో భారీ అంతర్జాతీయ స్మగ్లింగ్ రాకెట్‌ను భారత నౌకాదళం ఛేదించింది. నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో తో జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో భాగంగా 3,300 కేజీల మాదకద్రవ్యాల ను స్వాధీనం చేసుకుంది.గుజరాత్‌లోని పోర్‌బందర్ తీరంలో నౌక నుంచి వాటిని సీజ్ చేసింది. ఈ మధ్యకాలంలో ఈ స్థాయిలో డ్రగ్స్‌ను పట్టుకోవడం ఇదే తొలిసారని అధికారులు పేర్కొన్నారు.మంగళవారం అనుమానాస్పదంగా భారత జలాల్లోకి ప్రవేశించిన ఒక చిన్నపాటి నౌకను గుర్తించిన అధికారులు వెంటనే దానిని ముట్టడించారు. దాని నుంచి 3089 కేజీల చరాస్, 158 కేజీల మెథామెఫ్తమైన్, 25 కేజీల మార్ఫిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారంతా పాకిస్థాన్ జాతీయులు. ఆ మేరకు నౌకాదళం ప్రకటన విడుదల చేసింది.ఇదిలా ఉంటే.. కొద్దిరోజుల క్రితం దాదాపు రూ.2,500 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర, దిల్లీలో భారీ ఎత్తున మ్యావ్ మ్యావ్ (మెఫెడ్రిన్) అనే మాదక ద్రవ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. పుణే నగరం నుంచి



75 కిలోమీటర్ల దూరంలోని షోలాపూర్ వద్ద కుర్‌కుంభ సమీపంలోని ఓ ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లో 700 కేజీల డ్రగ్‌ను సీజ్ చేశారు. మరోవైపు దిల్లీలో దాడులు నిర్వహించి 400 కేజీలను పట్టుకొన్న సంగతి తెలిసిందే.

# తెలంగాణకు మరోసారి ప్రధాని మోదీ..

### రెండు రోజులు ఇక్కడే..



హైదరాబాద్ ఫిబ్రవరి 28 (తరణం బ్యూరో): ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తెలంగాణ పర్యటనకు వస్తున్నారు. మార్చి నాలుగో తేదీన అదిలాబాద్, మార్చి ఐదో తేదీన సంగారెడ్డి జిల్లాల్లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మోదీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తెలంగాణకు వస్తున్నారు. వచ్చే నెల 4, 5 తేదీల్లో మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా నాందేడ్ అఖోలా నేషనల్ హైవేని మోదీ జాతికి అంకితం చేసే అవకాశం ఉంది. అనంతరం సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొననున్నట్టు సమాచారం.

# బైడెన్ వద్దు.. మిషెల్లీ ఒబామా బెటర్..

### ఆసక్తికర పోల్స్



వాషింగ్టన్: ఫిబ్రవరి 28 (తరణం బ్యూరో) అగ్రరాజ్యం అమెరికాలో ఈ ఏడాది అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. 2024 అధ్యక్ష ఎన్నికల కోసం డెమొక్రటిక్ పార్టీ, రిపబ్లికన్ పార్టీలు ఫోకస్ పెట్టాయిదీంతో, రెండు పార్టీలు హోరాహోరీగా తలపడనున్నాయి. అయితే, అధికార డెమొక్రటిక్ పార్టీలో ఆసక్తికర పరిమాణం చోటుచేసుంది. డెమొక్రటిక్ పార్టీ తరపున ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ బదులుగా.. మాజీ అధ్యక్షుడు ఒబామా భార్య మిషెల్లీ ఒబామా బరిలో నిలవాలని అమెరికన్లు కోరుకుంటున్నారని రాస్‌ముస్సెన్ రిపోర్ట్స్ పోల్ పేర్కొంది.వివరాల ప్రకారం.. 2024లో జరగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్ మరో దఫా ఎన్నికల్లో నిలబడేందుకు అమెరికన్లు ఇష్టపడటం లేదు. ఆయన వయసు, మానసిక ఆరోగ్య స్థితిని ఇందుకు కారణంగా చూపుతున్నారు. అలా చెబుతున్నవారు దాదాపు 48 శాతం ఉన్నారని తేలింది. బైడెన్ బదులు.. మాజీ అధ్యక్షుడు ఒబామా భార్య మిషెల్లీ ఒబామాను కోరుకుంటున్నారని రాస్‌ముస్సెన్ రిపోర్ట్స్ పోల్ పేర్కొంది. కాగా, 38 శాతం మంది జో బైడెన్‌ను కోరుకోవడం లేదని ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్ ఒక వార్తను ప్రచురించింది.ఇక, అదే సమయంలో బైడెన్‌ను మార్చే అవకాశాలు లేవని 45 శాతం మంది అభిప్రాయపడుతున్నారని సర్వేలో వెల్లడైంది. బైడెన్ మరోసారి ఎన్నికకు సిద్ధపడకపోతే ఆయన స్థానంలో ఎవరైతే బాగుంటందనే ప్రశ్నతో సర్వే నిర్వహించారు. ఇందులో మిషెల్లీ ఒబాబాకే ఎక్కువ సంఖ్యలో మద్దతు పలికారు. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, మాజీ విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్, కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ తదితరులు తదుపరి స్థానాల్లో ఉన్నారు.ఇదిలా ఉండగా.. మిషెల్లీ ఒబామా మాత్రం తాను అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తితోలేనని ఇప్పటికే ప్రకటించారు. కాగా, జనవరిలో ఒక పాడ్‌క్యాస్ట్ ఇంటర్వ్యూలో మిషెల్లీ ఒబామా మాట్లాడుతూ 2024 అధ్యక్ష ఎన్నికల్లో వచ్చే ఫలితం గురించి తాను భయపడుతున్నానని వ్యాఖ్యానించారు. అలాగే, తనకు ఎన్నికల్లో పోటీచేసే ఆలోచన లేదన్నారు

# జయప్రదను 6వ తేదీలోపు హాజరు పరచండి

### యూపీలోని రామ్‌పుర్ కోర్టు ఆదేశం



రామ్‌పుర్ (యూపీ) ఫిబ్రవరి 28 (తరణం బ్యూరో): ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన రెండు కేసుల్లో మాజీ ఎంపీ, సినీనటి జయప్రదను 'పరారీ'లో ఉన్న వ్యక్తిగా ప్రకటించిన ఉత్తర్‌ప్రదేశ్‌లోని రామ్‌పుర్ కోర్టు..ఆమెను అరెస్టుచేసి, మార్చి 6వ తేదీలోపు తమ ముందు హాజరుపరచాల్సిందిగా మంగళవారం పోలీసులను ఆదేశించింది. రామ్‌పుర్ ఎంపీగా పనిచేసిన జయప్రదపై 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ కేసులు నమోదయ్యాయి. ఆ ఎన్నికల్లో భాజపా అభ్యర్థిగా పోటీచేసిన జయప్రద సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ఆజంఖాన్ చేతిలో ఓటమిని చవిచూశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసుల్లో ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు పలుమార్లు సమన్లు జారీ చేసినా ఆమె బేఖాతరు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు జయప్రద అరెస్టుకు రామ్‌పుర్ ఎస్పీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. తొలిసారి కశ్మీర్ లోయకు మోదీ..

దిల్లీ. ఫిబ్రవరి 28(తరణం బ్యూరో): జమ్మూకశ్మీర్ కు స్వయంప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 ని రద్దు చేసిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి కశ్మీర్ లోయ లో పర్యటనకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.ఈ మేరకు అధికారిక వర్గాలను

ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మార్చి 7వ తేదీన శ్రీనగర్‌లో జరిగే ర్యాలీలో ప్రధాని పాల్గొననున్నట్లు తెలిపాయి.శ్రీనగర్‌లోని షేర్ ఈ కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో ప్రధాని సభ జరగనున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. మోదీ పర్యటనను పురస్కరించుకుని కశ్మీర్ లోయలో ఇప్పటికే హైఅలర్ట్ ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు.. వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. ఫిబ్రవరి 20న ప్రధాని జమ్మూలో పర్యటించిన సంగతి తెలిసిందే. రూ.32వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ 2019 ఆగస్టులో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత ఈ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు. అప్పటి నుంచి



ప్రధాని మోదీ మూడు సార్లు జమ్మూలో పర్యటించగా.. కశ్మీర్ లోయకు వెళ్లడం మాత్రం ఇదే తొలిసారి. మరికొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని పర్యటన కీలకంగా మారింది

# టెక్సాస్‌లో కార్చిచ్చు బీభత్సం.

### . ప్రజలను తరలిస్తున్న అధికారులు



టెక్సాస్: ఫిబ్రవరి 28 (తరణం బ్యూరో)అమెరికాలోని టెక్సాస్‌లో కార్చిచ్చు బీభత్సం సృష్టించింది. అత్యంత ఎక్కువ ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు కార్చిచ్చు రెండింతలవడానికి కారణమైందని వాతావరణ శాఖ తెలిపింది.780 కిలోమీటర్ల పరిధిలోని మొత్తం 2 లక్షల ఎకరాల్లో వృక్షాలు కార్చిచ్చుకు ఆహుతయ్యాయని ఎఅండ్ఎమ్ ఫారెస్ట్ సర్వీస్ తెలిపింది.వీటిలో అతి పెద్ద కార్చిచ్చు స్మోక్ హౌస్ క్రీక్ ఫైర్ లక్ష ఎకరాలు, గ్రేప్ వైన్ క్రీక్ ఫైర్ 30 వేల ఎకరాలు, విండీ డ్యూసీ ఫైర్ 8 వేల ఎకరాలను దహించి వేసింది. కార్చిచ్చు బీభత్సం కారణంగా పలు కౌంటీల్లో ప్రజలను తరలిస్తున్నారు.తూర్పు టెక్సాస్, ద మిల్స్ క్రీక్, సాన్‌జాసిన్టోల్లో కార్చిచ్చు ఎగిసిపడుతోంది. ఎంత ప్రయత్నించినా మంటలు అదుపులోకి రావడం లేదు. కార్చిచ్చు పరిస్థితిని టెక్సాస్ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబాట్ సమీక్షించారు. ప్రజలు కార్చిచ్చు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఆ దారుణాలపై మాట్లాడుతుంటే వణుకువస్తోంది:

### నిర్మలమ్మ

కోల్‌కతా: ఫిబ్రవరి 28 (తరణం బ్యూరో)తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోని పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందంటూ కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కారణంగానే ఈ పరిస్థితి నెలకొందన్నారు. కోల్‌కతాలో భాజపా అనుబంధ సాంస్కృతిక బృందం ఖోలా హవా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె దీదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు."టీఎంసీ హయాంలో రాష్ట్రంలో అవినీతి, అశాంతి, దోపిడీ రాజ్యమేలుతున్నాయి. సందేశ్‌ఖాలీ దారుణాల గురించి మాట్లాడుతుంటే నాకు వణుకు పుడుతోంది. ఇంత జరుగుతున్నా.. ప్రభుత్వం దోషులను అరెస్టు చేయడం లేదు. మణిపుర్ అంశంపై వారు పార్లమెంట్‌లో ఎలాంటి ప్రశ్నలు లేవనెత్తారో గుర్తుంది. కానీ, ప్రస్తుతం సందేశ్‌ఖాలీలో జరుగుతుంది ఏంటి..?మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడి, వారి భూములను ఆక్రమించిన నిందితుడు, టీఎంసీ నేత షాజహాన్ షేక్ ఎక్కడ ఉన్నాడో మీకు తెలుసు. లేదంటే వారం రోజుల్లో అరెస్టు చేస్తామని ఎలా చెప్పగలిగారు?" అని దీదీ సర్కారును ప్రశ్నించారుతమ మంత్రులను తప్ప ఇతరులను సందేశ్‌ఖాలీని సందర్శించేందుకు టీఎంసీ ప్రభుత్వం అనుమతించడం లేదని ఆరోపించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కేంద్రం వెనక్కు తీసుకుంటోందని సీఎం మమతా బెనర్జీ



చేసిన ఆరోపణలకు ఆమె ఈ సందర్భంగా బదులిచ్చారు. రాష్ట్రంలో 25 లక్షల మందికి నకిలీ జాబ్ కార్డులున్నాయని.. అలాంటప్పుడు కేంద్రం నిధులను ఎలా విడుదల చేయగలదన్నారు. ఇది ప్రజల సొమ్ము.. ప్రైవేట్ ఆస్తి కాదంటూ దుయ్యబట్టారు. తమ రాజకీయాల ద్వారా టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రంలో 'ఆయుష్మాన్ భారత్' పథకాన్ని అమలు చేయడం లేదన్నారు

## నాదెండ్ల మనోహర్ ని కలిసిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు

### యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట ఫిబ్రవరి 28 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ ఉమ్మడి బహిరంగ సభ సందర్భంగా తాడేపల్లిగూడెం లో జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు. అనంతరం నాదెండ్ల మనోహర్ నీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పానికి నీళ్ళు ఇవ్వడం ఎన్నికల జిమ్మిక్కు.

### ప్రజల ను మోసం చేయడానికే కృష్ణ జలాలు పేరు తో డ్రామా.
### తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్.



మదనపల్లె ఫిబ్రవరి 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చంద్రబాబునాయుడు చేయలేని పని తాను చేసి చూపించానని డాంబికాలు పలికిన సిఎం జగన్మోహన్ రెడ్డి మోసం రెండు రోజుల క్రితం కుప్పం కు హంద్రీ నీవా ద్వారా కృష్ణ జలాలు ఘటన బట్ట బయలు చేసిందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఆరోపించారు. బుధవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుప్పానికి హంద్రీ నీవా ద్వారా సాగు, తాగు నీటిని తీసుకు రావడం జరిగిందని చేసిన హడావిడి ఒక్క రోజు తోనే ముగిసిందని విమర్శలు గుప్పించారు . చంద్రబాబు నాయుడు పులివెందుల నియోజక వర్గానికి నీళ్ళు ఇచ్చి అక్కడ ఉద్యాన వన పంటలైన చీని, నిమ్మ, అరటి తోటలను కాపాడటం జరిగిందని ఆ ప్రాంత ప్రజలు చెప్పుకోవ డాన్ని జీర్ణించుకొలేక చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పానికి కృష్ణా నీళ్లు ఇచ్చానని చెప్పుకొనేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడిన హైడ్రామా అని ఏద్దేవా చేశారు. కుప్పం బ్రాంచి కాలువ గేటును జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి పైకెత్తిన మరుసటి రోజే అధికారులు జేసీబీని తీసుకొచ్చి మొత్తం గేటును ఎత్తి లారీలో పెట్టి తరలించు కుపోవడం జగన్ రెడ్డి పాలనకు నిదర్శనం అన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్తూరు జిల్లాను సస్యశ్యామలం చేయడానికి హంద్రీనీవా ద్వారా నీరందించే ప్రణాళిక రూపొందించారని, అనంతరం చంద్రబాబు నాయుడు హయాంలోనే దాదాపు 85 శాతం హెచ్ ఎన్ ఎస్ ఎస్ కెనాల్ పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తి చేయలేక పోయిన ఎన్నికల ముందు కుప్పానికి కృష్ణా జలాలు అందించామనే లబ్ది పొడదానికే చేసిన కార్యక్రమాన్ని ప్రజలు గమనిస్తున్నారని వివరించారు. కాలువకు సెట్ చేసిన గేటు ను తరలించడాన్ని గమనించిన స్దానిక ప్రజలు, టిడిపి నాయకులు దర్నా చేయడం పై స్పందించిన యంత్రాంగం అప్పటికప్పుడు అదే గేటును మళ్లీ తీసు కొచ్చి, యథాస్థానంలో పెట్టారని నిప్పులు చెరిగారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓటు బ్యాంకు కోసం డ్రామాలకు తెరలేపాడని విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు అన్వర్ బాషా, రాజన్న, ప్రభాకర్ పాల్గొన్నారు.

## శివపురం పంచాయతీలో ముమ్మరంగా అభివృద్ధి పనులు.

### సర్పంచ్ గంగులమ్మ.




మదనపల్లె ఫిబ్రవరి 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్ద మండ్యం మండలంలోని శివపురం గ్రామపంచాయతీ లో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగు తున్నాయని సర్పంచి గంగులమ్మ పేర్కొన్నారు. ఇందులో భాగంగా గొల్లపల్లి నుండి వయా కనకంటి వారిపల్లి మీదుగా బుసిరెడ్డివారిపల్లె వరకు దాదాపు రెండు కిలోమీటర్లు తారురోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయిని తెలిపారు. ఈ పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా గంగులమ్మ మాట్లాడుతూ తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిల సహకారంతో తారు రోడ్డు పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే ప్రజల రాక పోకలకు అనువుగా ఉంటుందన్నారు. ఇప్పటికే పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పించామని, పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే, ఎంపీల సహకారం మరువలేనిదని కొనియాడారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. తారు రోడ్డు నిర్మాణం పూర్తి కావడంపై పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గ్రామ అధ్యక్షుడు నరసింహులు, వార్డు మెంబర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# విఆర్ఎల సమస్యల పరిష్కారానికి మార్చి 5న విజయవాడలో 30గంటల నిరాహారదీక్ష

### -కరపత్రాలు విడుదలచేసిన ఎ పి వి ఆర్ ఎ ల సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య.

కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి-28-(తరణం విలేఖరి)-గ్రామ రెవెన్యూ సహాయకు (వి ఆర్ ఎ)ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ విజయవాడ అలంకార్ సెంటర్ (ధర్నా చౌక్) వద్ద విఆర్ఎ లు తమ కుటుంబ సభ్యులతోసహా మార్చి 5న ఉదయం 10 నుంచి 30 గం. ల పాటు నిరాహారదీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని వి ఆర్ ఎ ల సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు.. ఇందులో భాగంగా బుధవారం కడప హెూచ్ మెన్ భవన్ నందు ఈకార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 20వేల పైబడి గ్రామ రెవిన్యూ సహాయకులు (వి ఆర్ ఎ)లు రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని దశాబ్దాలు గడిచిపోతున్నా ప్రభుత్వాలు మారుతున్నా వి ఆర్ ఎ ల బ్రతుకులు మాత్రం మారలేదని, వారు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో కీలకంగా పనిచేస్తూ ప్రభుత్వానికి ప్రజలకుమధ్య వారధిగా వి ఆర్ ఎ లు ఉంటున్నారని,ప్రభుత్వ పాలకులు తమ బతుకులు మారుస్తామని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికి తమను అబద్దాలతో మోసం చేస్తున్నారేతప్ప ప్రభుత్వం సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. గ్రామాలలో చావు, పుట్టుకల సమాచారం మొదలుకొని అన్ని పనులకు వి ఆర్ ఎ లే కీలకమని, పకృతి వనరులు,ప్రమాద విపత్తులు, పంటల భీమా, భూకొలతలు, రీ సర్వే,చివరకు నిత్యవసర సరుకులు పంపిణీచేసే రేషన్ షాపు ఇన్చార్జి డీలర్లుగా ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారన్నారు.దాదాపు 54 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ విధులు వి ఆర్ ఎ లు నిర్వహిస్తూ వస్తున్నారని, వారు కేవలం 10.500 రూ. ల వేతనంతో ఇంటిళ్లపాది అర్ధాకలితో అలమటిస్తున్నారని, ఎన్నో దశాబ్దాల కాలంగా పోరాడి గత తెలుగుదేశం ప్రభుత్వంలో సాధించుకున్న డి ఎ 300 రూ. లు సైతం రద్దు చేసిన పాపం ఎవరిదని ఆయన నిలదీశారు.వీఆర్ఏల ముక్కుపిండి మరీ రికవరీ చేసిన ప్రత్యేక ప్రభుత్వంగా వై.సి.పి. ప్రభుత్వం ఘనతకెక్కిందని,ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన వారంరోజులలోనే వి ఆర్ ఎ ల వేతనాలు 15000 రూ. లకు పెంచుతామని అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి 5 సం.లు గడుస్తున్నా 5 రూాలు కూడా వేతనం పెంచకపోవడం దుర్మార్గమని,ప్రభుత్వంయొక్క కాలపరిమితి




తీరిపోతుండగా మరలఎన్నికలకు సన్నద్ధంఅవడం కూడా జరుగుతున్నదని, నా ఎస్సీ,నా ఎస్టి, నా బిసి, నా ముస్లిం మైనార్టీలు అంటున్న ప్రభుత్వం వి ఆర్ ఎ లు అందరూ వెనుకబడిన, దళితకులాలకు చెందినవారు అన్నసంగతి గుర్తెరగాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. వి ఆర్ ఎ ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఉన్నత అధికారులను, ప్రభుత్వ ప్రధానకార్యదర్శిని, రెవెన్యూశాఖ మంత్రిని, ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని సంఘం నాయకులు పదేపదే కలిసి విజ్ఞప్తులు చేసినప్పటికికూడా అందరూ భరోసా ఇచ్చేవారేతప్ప సమస్యల పరిష్కారానికి చొరవ చూపలేదని తెలిపారు.వైసి పి మేనిఫెస్టోలో ప్రభుత్వఉద్యోగులు అనేవిభాగంలోని 10వపేరా కాలంలో వి ఆర్ ఎ లకు వేతనాలు పెంచుతామని స్పష్టంగా చెప్పిఉన్నారన్నారు,కానీ అవి అమలుకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రెవెన్యూ వ్యవస్థలో అట్టడుగుస్థాయి ఉద్యోగులుగా పనిచేస్తున్న వి ఆర్ ఎ లకు ఇంతగా నష్టంకలిగించిన పాపం వై సి పి ప్రభుత్వందే అన్నారు.కావున రాష్ట్రంలోని వి ఆర్ ఎ లు హక్కుల సాధనకొరకు 05-03-2024 మంగళవారం ఉదయం 10 గం.ల నుండి మరుసటిరోజు సాయంత్రం 6 వరకు ధర్నాచౌక్ సెంటర్ విజయవాడకు రాష్ట్రంలో తమ కుటుంబ సభ్యులతో తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా వి ఆర్ ఎ లకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర సహాయకార్యదర్శి కోడూరు పుల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి. మణి కుమార్,బి.శ్రీనివాసులు, నాయకులు నెల్లూరు సురేష్. కొరముట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడ తాగునీటి సమస్యను పరిష్కరించాలి

### సిపిఐ

లక్కీరెడ్డిపల్లి: ఫిబ్రవరి28 తరణంలక్కిరెడ్డిపల్లి మండలం కాకులారం గ్రామ పరిధిలోని చిలకపాటి వాండ్లపల్లి దళితుల తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు బుధవారం స్థానిక మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి దళితుల ఓట్లు సీట్లు కావాలి కానీ దళితులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి సంక్షేమ పథకాలు ఫలాలను రద్దుచేసి వారిని ఆర్థికంగా రాజకీయంగా అనగదొక్కుతూ కుట్ర చేస్తున్న ఈ ప్రభుత్వం ఏ దళితవాడలో కూడా కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు ఇందుకు నిదర్శనం చిలకపాటి వాండ్లపల్లి లో ఉన్న బోరులో నీళ్లు రావాలంటే మహిళలు పనులు మానుకొని గంటల తరబడి గుక్కెడ నీళ్ల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు స్థానిక శాసనసభ్యులు మాత్రం ఎన్నికల సమయంలో లక్కిరెడ్డిపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు వెలిగిల్లు ప్రాజెక్టు ద్వారా తాగునీరు అందిస్తామని చెప్పారు తప్ప ఆచరణలో ఎక్కడ సాధ్యం కాలేదు అన్నారు ఇప్పటికైనా స్పందించి అన్ని దళితవాడలకు కనీస సౌకర్యాలు అయిన త్రాగునీరు సిసి రోడ్లు



వీధి దీపాలు డ్రైనేజీ వ్యవస్థ స్మశాన వాటిక లు కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బాబు మహిళలు పాల్గొన్నారు

## శాస్త్ర సాంకేతిక రంగాలలో పరిజ్ఞానం అవసరం



ఒంటిమిట్ట ఫిబ్రవరి 28 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని శ్రీ సాయి భారతి హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం సైన్స్ ఫెయిర్ ఘనంగా పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట ఎంఈఓ 2 ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసినటువంటి నమూనాలను అలాగే వర్కింగ్ నమూనాలను నిశితంగా పరిశీలించారు. విద్యార్థులు నమూనాలను ఏ విధంగా తయారు చేశారు , వాటి వల్ల సమాజానికి ఏ విధంగా ఉపయోగం కలుగుతుంది అని వారిని అడిగి వారి నుంచి సమాధానాలను రాబట్టారు. ఆయన మాట్లాడుతూ భారతీయుడైన సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొ న్నందుకు గాను అతనికి ఫిజిక్స్ లో నోబెల్ ప్రైజ్ లభించింది అన్నారు. దీనితో



రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా భారతదేశం ప్రకటించిందని తెలిపారు. ఇటువంటి సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థులు జ్ఞాన జిజ్ఞాస పెరిగి భవిష్యత్తులలో విజ్ఞాన రంగంలో నూతన ఒరవడిని సృష్టించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. దీనితో భారతదేశం ప్రపంచంలోనే శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు అవకాశము కలుగుతుందని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థుల కొరకు నిర్వహించి వారిని భావి భారత శాస్త్రవేత్తలుగా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి , ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు సురేష్, పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పీస్ స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే కార్యక్రమం

### -చిన్ననాటి నుండే విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో పాల్గొని తమ మేధోశక్తిని పెంపొందించుకోవాలి.
### -రోటరీక్లబ్ మాజీఅధ్యక్షుడు, సీనియర్ సోషల్ వర్కర్ మొహమ్మద్ తాజుద్దీన్.

కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి-28-(తరణం విలేఖరి).కడపనగరంలోని మరియాపురంలోఉన్న పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ హై స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ మాజీఅధ్యక్షుడు, సీనియర్ సోషల్ వర్కర్ మొహమ్మద్ తాజుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటినుండే విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో పాల్గొని తమ మేధోశక్తిని పెంపొందించుకోవాలన్నారు. అబ్బురపరిచే విధంగా విద్యార్థులు తమప్రతిభతో ఉత్తమప్రయోగాలు చేయడం ప్రశంసనీయమన్నారు. దాదాపు 85 ప్రాజెక్టులను



అద్భుతంగా తయారుచేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. మౌలానా ఆజాద్ యూనివర్సిటీ 5 ప్రాజెక్టులు పీస్ స్కూల్ తరపున తీసుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. విద్యగురించి అద్భుతమైన సేవలందిస్తున్న పీస్ స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్కూల్ స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మోసగాళ్లకు మోసగాడు జగన్ రెడ్డి

**- కొణతాల వెంకటరావు**



(అనకాపల్లి.ఫిబ్రవరి28, తరణం ప్రతినిధి)మోసం అబద్ధం పుట్టించే జగన్ రెడ్డి ఈ రెండింటికి బ్రాండ్ అంబాసిడర్ గా ప్రత్యేకత పొందారని మోసాలతో అబద్ధాలతో ఎన్నికల్లో గెలవాలని అర్రులు చాస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు.జగన్ రెడ్డి ప్రతి ప్రభుత్వ కార్యక్రమాల్లో సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని, 2 లక్షల కోట్లు 48 లక్షలు రూపాయలు పేదలకు పంచిపెట్టామని సంక్షేమానికి నేనే వారదనని గొప్పలు చెప్పుకుంటున్న జగన్ రెడ్డి రానున్న ఎన్నికల్లో గెలవడానికి దొంగ ఓట్లపై ఎందుకు ఆధారపడినట్టు,వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికి తిరిగి ఫోన్ నెంబర్లు సేకరించాలని,మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ వాలంటీర్లను బెదిరించడం ప్రతి పనికి వారినే ఉపయోగించుకోవడం ఎన్నికల కమిషన్ వృద్ధులకు వికలాంగులకు ఇంటి నుండి ఓటు వేసే విధానాన్ని తీసుకురావడంతో వారి ఓట్లు వాలంటీర్లు సేకరించాలని చెప్పడం అక్రమార్గాలు, దౌర్జన్యాలు,దాడులను నమ్ముకునే వైసిపి సంక్షేమ పథకాల లబ్ధిదారులే మమ్మల్ని గెలిపిస్తారని చెప్పడం అంత నమ్మకం ఉన్న జగన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అరాచక పాలన ఎందుకు సాగిస్తున్నారని వెంకటరావు జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ సమస్యల కోసం తమ హక్కులు కాపాడుకోవడానికి వారు చేస్తున్న పోరాటాలను ఎందుకు ఆపుతున్నారు, ఎందుకు గృహనిర్బంధనలు, ముందస్తు అరెస్టులు, కేసులు పెడతామని బెదిరించడం, సొంత చెల్లెలు షర్మిలను పోలీసులు చేత కొట్టించడం జగన్ రెడ్డి దుర్మార్గ పాలనలోనే చూస్తున్నామని,ప్రజా ఉద్యమాలను చూసి భయపడే జగన్ రెడ్డికి ముఖ్యమంత్రి కి అనర్హుడని ముఖ్యమంత్రి స్థానాన్ని అడ్డం పెట్టుకొని సొంత కంపెనీలకు ప్రయోజనం కలిగే విధంగా ప్రభుత్వ జీవోలు విడుదల చేయడం,మద్యం అమ్మకాలలో డిజిటల్ చెల్లింపు లేకుండా కరెన్సీ తో వ్యాపారం చేయడం, రాష్ట్రవ్యాప్తంగా ఇసుక టెండర్లు జెపిసి కంపెనీకి దారా దత్త్యం చేసినట్లుగా ప్రకటనలు చేయడం,ఎక్కడికక్కడ మంత్రులు ఎమ్మెల్యేలు తమ సొంత రీచ్లుగా ఇసుకను జెసిబి లతో రవి రవాణా చేసి అక్రమార్జునులతో దోచేస్తున్నారని వెంకటరావు అన్నారు.అనకాపల్లి జిల్లాలో అత్యంత ప్రాధాన్యత ఉన్న సాగునీటి రంగాన్ని, రైతాంగం శ్రేయస్సును విస్మరించి సాగునీటి ప్రాజెక్టులు పోలవరం ఎడమ కాలువ,బాబు జగ్జీవన్ రామ్ సృజల స్రవంతి వంటి ప్రాజెక్టులను గాలికి వదిలేసారని,జిల్లాలో ఉన్న వరదలకు కొట్టుకుపోయిన ఆయకట్టులను గ్రోయిన్ మరమ్మత్తులు ఐదు సంవత్సరాల కాలంలో ఒక్కనాడు మరమ్మతులు చేయించలేదని,రైతులను ప్రకృతి పై ఆధారపడే విధంగా జగన్ రెడ్డి రైతాంగాన్ని నట్టేటి ముంచేసారని వెంకటరావు మండిపడ్డారు.చెరుకు పండించే రైతులకు జీవనాధారమైన షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరణ చేసి చెరుకు గిట్టుబాటు ధర ఇస్తామని పంట పొలాల్లో ప్రతి రైతుకు బోరు వేయిస్తామని రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు విత్తనాలు నాణ్యమైనవి సరఫరా చేస్తామని ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజుల్లో చెల్లింపులు చేస్తామని చెప్పిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని జగన్ రెడ్డి ఇచ్చిన 747 హామీలు నీటి మూటలేనని ఇక జగన్ ని ఇంటికి పంపేందుకు బై బై చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఇక పెట్టి బెడ్డ సదుకోవడమే ఉందని వెంకటరావు ఎద్దేవా చేశారు.

# వెన్నెల పాఠశాల విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం




కమలాపురం. ఫిబ్రవరి 27(తరణం విలేకరి) విద్యార్థుల్లోని విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు ఉత్తమమైనటువంటి మార్గమే సైన్స్ ఫెయిర్ కార్యక్రమ అని కమలాపురం మండలం విద్యాశాఖ అధికారులు అన్నారు. బుధవారం కమలాపురం లోని వెన్నెల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు తోటి సైన్స్ వేర్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపురం మండల విద్యాశాఖ అధి అధికారులు విచ్చేశారు.ఈ సందర్భంగా వెన్నెల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసినవిజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం ఎం.ఈ.ఓ.లు మాట్లాడుతూ చిన్నపిల్లలో విద్యార్థి దశనుంచే సృజనాత్మక ఆలోచనలను వెలికి తీయడానికి సైన్స్ ఫేర్లు ప్రభుత్వం ప్రతి సంవత్సరం పాఠశాల లో నిర్వహించడం ఎంతో అభినందించ దగ్గ విషయం అన్నారు.పాఠశాల హెడ్ మాస్టర్ ఎ.మాధవీ, కరస్పాండెంట్ అప్పాజీ ప్రవీణ్ 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకూ పిల్లలచేత పలు విషయాలపై విజ్ఞానం ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమములో విద్యార్థుల తల్లి దండ్రులు, పలువురు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు తీసుకెళ్లండి...

**ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గం**
**అభ్యర్థి మెరిగా మురళీధర్**
**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ**




నెల్లూరు ఫిబ్రవరి 28(తరణం బ్యూరో )ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే..మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉ ఒదని,ఇదే విషయాన్ని ప్రతి గడపకూ తీసుకెళ్ళాల్సిన బాద్యత మనందరిపై ఉందని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ సూచించారు.గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో మేం సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా బూత్ కన్వీనర్లకు నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో వైకాపా అధ్వర్యంలో మేం సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా బూత్ కన్వీనర్లకు సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ కోడూరు కల్పలత తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్ మాట్లాడుతూ...వచ్చే ఎన్నికలకు రానున్న 45 రోజులు ఎంతో ముఖ్యమని తెలిపారు.బూత్ కన్వీనర్లు ఇప్పటినుండి పనిచేయాలన్నారు.ప్రస్తుతానికి గంట సేపు పనిచేయాలని,ఆ తరువాత గంటలు పెంచుకుందామన్నారు.ఓటరు జాబితాలను నిశితంగా పరిశీలించారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన వివరించారు.స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ...అందరం కలిసి కట్టుగా ఈ 45 రోజులు కష్టపడి పనిచేద్దామని పిలుపు నిచ్చారు.సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా ఈ 45 రోజులు గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.ఎవరినీ విమర్శించాల్సిన అవసరం లేదని,మన ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళితే విజయం మనదేనని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లుగా ప్రతి గడపకు వెళ్ళి..సంక్షేమ పథకాలు అందాలంటే వైకాపాను గెలిపించాలని కోరుదామని దేవసేనమ్మ వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు,నాయకులు నాగులు,రాజారెడ్డి,శ్రీనివాసులు,ఎంపిపి గురవయ్య,జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తో నే మైనార్టీల అభివృద్ధి సాధ్యం

**మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ**
**మీడియా చైర్మన్ తులసి రెడ్డి.**





కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 28(త రణం విలేకరి) తమ జాతీయ కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని మాజీ రాజ సభ సభ్యులు రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తు ల సి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం నగరంలోని సాయి పేట 50 వ డివిజన్ షేక్ సుల్తాన్ గారి ఆధ్వర్యంలో తులసిరెడ్డి నజీర్ అహ్మద్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు అన్వర్ భాష సమక్షంలో పది మైనార్టీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి యువనేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు ఇందులో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని చెప్పారు. అనంతరం షేక్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని చెప్పారు బిజెపి అధికారంలోకి వచ్చాక మైనార్టీలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు, నగర అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అరాచకాలు జరుగుతున్నాయని పేద ప్రజలను ఎన్నో ఇబ్బందులు గురి చేస్తున్నారని, ఈ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుతున్నారు అన్నారు. మైనార్టీ జిల్లా అధ్యక్షులు అన్వర్ భాష సుల్తాన్ గారిని జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులుగా నియమించి నియామక పత్రం అందించారు. వచ్చిన అతిథులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉ పాధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్, పిసిసి కార్యదర్శి చీకటి చార్లెస్ ,సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్,మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరిపుల్లా ఈ సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుల్లా యప్ప, డిసిసి

ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పాలి పుల్లయ్య, మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వంక అరుణ్ కుమార్, కార్మిక విభాగం స్టేట్ సెక్రెటరీ ఎం శ్రీనివాస్ రెడ్డి, మహిళా విభాగం రమాదేవి, నాగరత్న, కార్యకర్తలు, అభిమానులు, సాయి పేట డివిజన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ తోనే బీసి లకు అధికారం.

**రాయచోటి జయహో బీసీ సమావేశం**
**లో ముసలికుంట నాగయ్య.**
**చంద్రబాబు ను ముఖ్య మంత్రి చేసే**
**వరకు విశ్రమించబోమని వెల్లడి.**



మదనపల్లె ఫిబ్రవరి 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఏపీలో త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికలకు పార్టీ బీసీ అనుబంధ విభాగాలను సమాయత్తం చేసే ఉద్దేశంతో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా జయహో బిసి సభలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరిగిన జయహో బిసి సభకు మదనపల్లి నుండి బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య తో పాటు ఆయన ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చెంద్రాయుడు, జిల్లా బీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుబ్బిగాళ్ల భాస్కర్, మాజీ కౌన్సిలర్ అంబటి చలపతి, సీనియర్ నాయకులు పెద్దినేని రామాంజులు, తెలుగు యువత నాయకులు బీరం గురునాథ్ యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా పాలనలో బీసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారాని, దీనిని దృష్టిలో ఉంచుకొని రానున్న శాసనసభ ఎన్నికల్లో బీసీలందరూ ఏకమై వైఎస్సార్సీపీని ఓడించాలన్నారు. ఈ జయహో బీసీ సదస్సుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగావాసి బాలసుబ్రమణ్యం, రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ రాయచోటి నియోజకవర్గం అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తంబళ్లపల్లి అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి త్యాగరాజు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్ తదితరులు హాజరై తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందించారన్నారు. చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా బీసీ అనుబంధ విభాగం నాయకులు, కార్యకర్తలు నిర్విరామ కృషి చేయాలని కోరారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. అనంతరం రాజంపేట ఎంపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే దుశ్యాలువ తో సన్మానించారు.

# శ్రీ సాయి విద్యాలయ పాఠశాలల లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో



రాజంపేట.ఫిబ్రవరి.28 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణంలోని శ్రీసాయి విద్యాలయ పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎక్స్ పో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ డా . యస్. బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల నమూనాలను పరిశీలించి, వాటి పని తీరును, వాటి ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి. పి. వి. రేణుకాదేవి మాట్లాడుతూ సర్. సి. వి. రామన్ 1928, ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు గాను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. సైన్స్ అనేది విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వెలికితీస్తుందని తెలిపారు. విద్యార్థులందరూ సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు గా ఎదిగి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో మొత్తం 110 నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను, వాళ్ళని ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణవాసులు విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి గ్రస్తుడికి అండగా మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ



సిద్ధవటం ఫిబ్రవరి 28(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ మానవత్వం చాటుకుంది ఒంటిమిట్ట గ్రామంలోని కల్లావీధిలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైద్యం చేపించుకునే స్తోమత లేక కుటుంబ పోషణ కూడా భారమై జీవిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన యజమాని శివకృష్ణ మంచానికే పరిమితమై దిక్కుతోచని స్థితిలో వుండగా భార్య శిరీష తన భర్తను కాపాడాలని మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయించగా వారు మానవత్వంతో స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి సంస్థ సభ్యుల,దాతల, మిత్రుల సహకారంతో 24,500 రూపాయలు విరాళాలు సేకరించి అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 17,000 వేలరూపాయలు నగదును 7,500 రూపాయల విలువగల బియ్యం, నిత్యావసర వస్తువులు, పండ్లు, బిస్కెట్లు లాంటి తినుబండారాలను బాధిత కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ వ్యాధితో ఇబ్బందులు పడుతున్న వీరికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా ఎవరైనా దాతలు మానవత్వంతో ముందుకొచ్చి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న శివకృష్ణ వైద్యానికి కుటుంబ పోషనకు సహకరించి వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్, పుత్తా శ్రీనివాసులు, ఉప్పల రామక్రిష్ణ, పుత్తా సుధీర్, సామల చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాధవరం సిల్క్ సారీస్ విదేశాలకు ఎగుమతి.



సిద్ధవటం ఫిబ్రవరి 28(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కడప జిల్లా, మాధవరం ప్రాంతం లో సుమారు 200 సం నుండి చేనేత మగ్గాలు వున్నాయి. ఇక్కడ నుండి తయారు చేసిన కాటన్, సిల్క్ కాటన్, ప్యూర్ సిల్క్ సారీస్ దేశం లోని నలు మూలలకు వెళుతున్నాయి. ఇక్కడ తయారు చేసిన చీరలను ఢిల్లీ రాజధాని నగరం లో ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయడానికి భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారు "భారత్ టెక్స 2024" అని 4 రోజులు పాటు భారతదేశం లో తయారు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన ఇక్కడ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలోని అన్ని రాష్ట్రాల వ్యాపార దిగ్గజలు వచ్చి తమకు నచ్చిన డిజైన్స్, వాటి నాణ్యతను తెలుసుకొని వారికి ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ప్రపంచంలో లోని అన్ని దేశాల ఎక్సపోర్ట్ బిజినెస్ పర్సన్స్ కూడా విజిట్ చేసి ఆర్డర్స్ ఇచ్చారు. మన రాష్ట్రము నుండి సుమారు 5 జిల్లాల చేనేత చీరలు ప్రదర్శన చేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా వైస్సార్ కడప జిల్లా నుండి మాధవరం చీరలు ప్రత్యేకంగా నిలిచాయి.ఈ కార్యక్రమం లో మాధవరం హ్యాండ్లూమ్ క్లస్టర్ కామన్ ఫెసిలిటీ సెంటర్ కింద సుమారు 1150 మగ్గాలు వున్నాయి. ఇక్కడ తయారు చేసిన డిసైన్ చిరులు మాధవరం వీవర్ శ్రీరాందాస్ వెంకట్ ఢిల్లీలో వస్త్ర ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది. మాధవరం చీరలు దేశంలోనే కాకుండా ప్రపంచ దేశంలో కూడా డిమాండ్ పెరుగుతుంది. ఇంకా కొత్తగా మార్కెట్ అనుగుణంగా నూతన డిజైన్స్ తయారుచేసి ఇష్టము అని తెలియజేసారు.ఇటువంటి చేనేత ప్రదర్శనలు వలన చేనేత రంగం ఇంకా ఆర్థికంగా బలపడుతుంది. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలి అని కార్మికుడు శ్రీరాందాస్ వెంకట్ తెలియజేసారు. ఇటువంటి "ఇంటర్నేషనల్ ఎక్సపో " ప్రదర్శనలకు చాలా సంతోషం గా ఉంది అని అన్నారు. ఈ అవకాశం కలిపించిన కడప జిల్లా హ్యాండ్లూమ్స్ %ఽ%టెక్స్టైల్స్ ఏడికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

# పేదల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే సీఎం జగన్ ధ్యేయం....

## సంబేపల్లెలో జరిగిన జెడ్ ఎస్ డి సి భూముల రెగ్యులర్,ప్రీ లాండ్ పట్టాల పంపిణీలో పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి ఫిబ్రవరి28 తరణం ప్రతినిధి పేదల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే సీఎం జగన్ ధ్యేయమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం సంబేపల్లెలో జరిగిన జెడ్ హెచ్ డి సి భూముల రెగ్యులర్,ప్రీ లాండ్ పట్టాల పంపిణీలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి బురుగు రెడ్డెన్న లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రకాష్ నగర్ కాలనీ దళితులకు సంబంధించి జెడ్ హెచ్ డి సి భూములకు సంబంధించి మోటకట్ల గ్రామంలో105 మంది రైతులకు 94 ఎకరాలు, నారాయణరెడ్డిగారిపల్లె గ్రామంలోని 105 మంది రైతులకు 106.7 ఎకరాల భూములకు చట్ట భద్రత, 2003కి ముందు డీకేటీ భూములకు రెగ్యులరైజ్ పట్టాలు 5610 మంది రైతులకు 3326.81 ఎకరాల భూములు,రెండవ విడత అసైన్ మెంట్ లో201 మంది రైతులకు 251.93 ఎకరాల భూములు,మొదటి విడత అసైన్మెంట్ క్రింద కొత్త డికెటి భూముల పట్టాలు లబ్ధిదారులు 277 మందికి 170.91 ఎకరాలు, ఇనాం భూముల పట్టాలు 534 మందికి 492.92 ఎకరాలును పట్టాలుగా ఇవ్వడం జరుగుతోందన్నారు.స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్ల చరిత్రలో 30 లక్షల ఎకరాలకు పేదలకు భూములకు హక్కులను కల్పించిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు.2004-2009 వైఎస్ఆర్ హయాంలో భూ పంపిణీ జరిగిందని, ఆ తరువాత ఒక యేడాది భూ పంపిణీ జరిగిందని, ఆ తరువాత పేదలకు భూ పంపిణీ జరగలేదన్నారు. ప్రస్తుతం జగన్ పాలనలో భూ పంపిణీ జరుగు తోందన్నారు .చుక్కల భూములు, అసైన్డ్ భూములు, డికెటి భూములపై అసెంబ్లీలో తాను పలుమార్లు మాట్లాడడం జరిగిందని,అవన్నీ చట్టాల రూపంలో రావడం,ఫలితాలు అందుతుండడం సంతోషంగా ఉ ందన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ పేదలు పట్టాల భూములను అమ్ముకోవద్దు. పేదలు,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని, ఇచ్చిన,ఇస్తున్న పట్టాలను ఏ ఒక్కరూ అమ్ముకోవద్దని కోరారు .ఏదైనా ఇబ్బందులు ఎదురైతే బ్యాంకులలో తనఖా పెట్టుకోవచ్చునన్నారు .రైతు బరోసా, ఇన్ పుట్ సబ్సీడీ తదితర పథకాలు కూడా అందుతాయన్నారు .రోజు రోకుకూ భూముల విలువ పెరుగుతోందని,భూములువుండాయన్న ధైర్యంతో పేదలు కాలర్ ఎగరేసుకుని బతకాలని సీఎం జగన్ లక్ష్యమన్నారు. పట్టాలు పొందేందుకు అధికారులకు గానీ,సిబ్బందికి గానీ, దళారులుకు గానీ లంచాలు ఇవ్వొద్దని ఆయన సూచించారు.పట్టాల పంపిణీ లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాత్ర అభినందనీయం. పేదలు, బడుగు, బలహీన వర్గాలకు పట్టాల పంపిణీ లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాత్ర అభినందనీయమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్,సర్వేయర్,రెవెన్యూ సిబ్బందిని మండల ప్రజా ప్రతినిధులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి ఘనంగా సత్కరించారు.నెరవేరిన ప్రకాష్ నగర్ కాలనీ దళితుల దశాబ్దాల కల.ప్రకాష్ నగర్ కాలనీ లో 212 మంది దళితుల లబ్దిదారుల కు 217.74 ఎకరాల జెడ్ హెచ్ డి సి భూముల పట్టాల పంపిణీ సంబేపల్లె మండలంలోని ప్రకాష్ నగర్ కాలనీ దళితుల దశాబ్దాల కల నెరవేరింది.ప్రకాష్ నగర్ కాలనీ లో 212మంది దళితుల లబ్దిదారులకు 217.74 ఎకరాల జెడ్ ఎస్ డి సి భూముల పట్టాల పంపిణీకి బుధవారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా శ్రీకారం చుట్టడంతో దళితుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. యాభై సంవత్సరాల సమస్యను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో క్యాబినెట్ ఆమోదం చేయించి తమ భూములకు చట్టబద్రత వచ్చిందంటూ దళిత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం జగన్,ఎంఎల్ఏ శ్రీకాంత్, ఎంపీ మిథున్ లకు ప్రకాష్ నగర్ కాలనీ దళితులు మాజీ ఎంపిపి బురుగు రెడ్డెన్న,సర్పంచ్ మోహన్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీకాంత్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు సంబేపల్లెలో జరిగిన పట్టాల పంపిణీ పండుగ వాతావరణం లో జరిగింది. పట్టాల పంపిణీపై పేదలు, బడుగు, బలహీన వర్గాలలో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ మాట్లాడుతూ పేదలకు భూ పట్టాల పంపిణీతో శాశ్విత ప్రయోజనం కలుగుతోందన్నారు.ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం అభివృద్ధే జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందన్నారు.మాజీ ఎంపిపి బురుగు రెడ్డెన్న మాట్లాడుతూ యాభై ఏళ్లుగా పోరాడుతున్న జెడ్ హెచ్ డి సి భూముల సమస్యలను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిష్కరించారన్నారు.బడుగు,బలహీన వర్గాలకు జగన్ ప్రభుత్వంలో మేలు జరిగిందన్నారు.మండల నాయకులు గొర్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతిగా సీఎం జగన్ పేరొందుతున్నారన్నారు.సర్పంచ్ మోహన్ మాట్లాడుతూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి వల్ల జెడ్ హెచ్ డి సి భూముల సమస్యలను పరిష్కరించారని, వారి మేలును దళిత ప్రజలు జీవితాంతం గుర్తుకు పెట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంపిడిఓ నిర్మల కుమారి,డిసిసిబి డైరెక్టర్ సేత్ వెంకట రమణా రెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, వివి ప్రతాప్ రెడ్డి, నియోజక వర్గ బీసీసెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, జె సి ఎస్ కో కన్వీనర్ అమరనాథ రెడ్డి, సర్పంచులు అంచల రామచంద్ర,హసీనా నూర్, అమరనాథ రెడ్డి,రఘునాథ రెడ్డి,దండు నాగభూషన్ రెడ్డి,వెంకట రమణ నాయక్,పాల వెంకట రమణ నాయుడు , యువరాజు నాయుడు, , ఎంపిటిసి లు భద్రయ్య, శ్రీధర్ రెడ్డి, వరలక్ష్మి, రఘు, నాయకులు అన్నారెడ్డి, వసంత శ్రీనివాసులు రెడ్డి, లయన్ అశోక్ రెడ్డి,వంగిమల్ల వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, వాయల్పాటి ఆనంద రెడ్డి,కాకులపల్లె రమణారెడ్డి,గొల్లపల్లె సుబ్బారెడ్డి,శివారెడ్డి, మాజీ ఎంపిటిసి శివయ్య,మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, తిరుపాల్ నాయక్, ఆర్ ఎంపీ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు

# బిటీ కాలేజీలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.





మదనపల్లె ఫిబ్రవరి 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లె ప్రతిష్టాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సైన్స్ అధ్యాపకులు డాక్టర్ శైలజ సి.ఎస్, డాక్టర్ జి. చిన్నారెడ్డిల పర్యవేక్షణలో విద్యార్థులు తయారుచేసిన ప్రయోగ నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగ నమూనాలు పలువురి ప్రశంసలు అందుకున్నాయి. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి మదనపల్లె డిఎస్పి ప్రసాద్ రెడ్డి, ట్రైనింగ్ డిఎస్పి ప్రశాంత్, మదనపల్లి వన్ టౌన్ సిఐ వలి ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డిఎస్పి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తోపాటు పట్టుదల తో చదివితే గొప్ప విజయాలను అందు కుంటారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవ రెడ్డి, కళాశాల, ఐక్యూయేసి కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా శిబిరం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు




(విశాఖపట్నం.ఫిబ్రవరి28,తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా బుధవారం స్థానిక రెల్లి వీధిలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమం సంధ్యా హాస్పిటల్ యజమాని టి.వి.కోటేశ్వరరావు మరియు వారి టీమ్ మెంబెర్స్ సౌజన్యంతో దాదాపు 100 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారు,ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.

# సైదాపురం లో ఇల్లు పట్టాలు పంపిణీ...

## సిద్దలకోన సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన... రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, ఎంపీ గురుమూర్తి. వెంకటగిరి నియోజకవర్గ అభ్యర్థి రాంకుమార్ రెడ్డి..





నెల్లూరు ఫిబ్రవరి 28(తరణం బ్యూరో )టిడిపి హయాంలో అభివృద్ధి అంటూ ఏమీ జరగలేదని, వైకాపా హయాంలో తిరుపతి జిల్లాలో కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు తెలిపారు.సైదాపురం సమీపంలోని సిద్ధలకోన మార్గంలో సీసీ రోడ్లను ప్రారంభించిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సైదాపురం సమీపంలోని సిద్ధలకోన ప్రాంతంలో నిర్మించిన సీసీ రోడ్లను తిరుపతి ఎంపి గురుమూర్తి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు,వైకాపా నియోజక వర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సైదాపురంలోని మండల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ...టిడిపి హయాంలో అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు. దీంతో వైకాపాలో చేరానని గుర్తు చేశారు. తిరుపతి లోక్ సభ పరిధిలో అభివృద్ధి పనులకు సీఎం జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులు కేటాయించారన్నారు.దీంతో అభివృద్ధి వేగిరంగా జరిగిందన్నారు. సిద్ధలకోన ప్రాంతంలో మరిన్ని నిధులు వెచ్చించి పనులు చేపడుతామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎంపిగా గురుమూర్తి, ఎమ్మెల్యే నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిలను గెలిపించాలని ఆయన కోరారు. ఇంకా మరికొందరుమాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్,సొసైటీ అధ్యక్షుడు శివకుమార్,సర్పంచిలు శారద, రమాదేవి, లింగసంముద్రం సర్పంచ్ ప్రసాద్ రాజు,ఉప సర్పంచి శివ కుమార్ యాడ్,నాయకులు సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్ర రెడ్డి, జడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి, రాపూరు మండల కన్వీనర్ నారాయణరెడ్డి. డిప్యూటీ తహసీల్దార్,అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ సురేఖ,ఏపిఎం రాధ,ఆర్ ఐ నారాయణ,సురేఖ,తదితరులు పాల్గొన్నారు.

# హస్తగతమైన ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ గా చిన్నం సత్యం వైస్ చైర్మన్ గా కావలి సంతోష్

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో సజావుగా సాగిన ఎన్నిక

ఖానాపూర్ ఫిబ్రవరి 28(తరణం బ్యూరో) ఎట్టకేలకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ హస్త గతం అయింది గతంలో టిఆర్ఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ నులుగల

ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ రజురా సత్యం ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం పెట్టి ఫిబ్రవరి 5న వారిని తప్పించారు తిరిగి ఫిబ్రవరి 28 కొత్త చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొనగా జడ్పీ సీఈవో గోవింద్ , కమిషనర్ మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులందరికీ చేతులెత్తే విధానంతో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నుకున్నారు చైర్మన్గా చిన్నం రాజురా సత్యం( బిసి) వైస్ చైర్మన్గా కావలి సంతోష్ కుమార్ (ఎస్ సి) లను ఎన్నుకున్నారు ఎన్నిక సజావుగా జరగడంతో అధికారులు మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లు ఊపిరి పీల్చుకున్నారువిప్ దిక్కరంటిఆర్ఎస్ పార్టీ ఆ కౌన్సిలర్లకు కలెక్టర్ ద్వారా విప్ జిల్లా అద్యక్షులు జారీ చేసింది అయితే దాన్ని కూడా ధిక్కరించి టిఆర్ఎస్ కు చెందిన సభ్యులు జన్నారం విజయలక్ష్మి పరిమిలత కావాలిసంతోష్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన రాజురా చిన్నం సత్యం కు చైర్మన్గా ఓటేశారు అనంతరం వైస్ చైర్మన్ గా కావలి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికల పూర్తయినట్లు అధికారులు తెలిపారు



# ప్రభుత్వం సహకారంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

## ఇంటర్, టెన్త్ పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్..వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం లక్ష్యం కోసం కనే కలలు కమ్మనివే, కానీ చేరుకునే మార్గంలో ముల్లుంటాయి, భయపడి ఆగిపోతే జీవితం ఎడారి, దాటి వెళ్లగలిగేతే విద్యార్థి జీవితం పూలవనం అవుతుందని, పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి తల్లిదండ్రుల ఆశయాలను, ఆలోచనలను గౌరవించి, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు, కన్న ఊరికి మంచి పేరు వచ్చేవిధంగా ముందుకు సాగాలని కోరారు.బుధవారం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ ను ప్రారంభించారు. వచ్చే నెలలో ప్రారంభం అయ్యే పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు భారతీయ హై స్కూల్, ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్వారీ శశిధర్, ఏరాటు చేసిన పరీక్ష పాడ్స్, స్టేషనరీని విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు, దుర్గేష్, రెహమాన్, శివ, నవాజ్, సయ్యద్, రఫీ, లోకేష్, అబ్దుల్, రాజా, బాలు, నారాయణ, తిరుపతయ్య, సాయిరాం మహిళా నాయకురాలు, అరుణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవంలో పాల్గొన్న..టి.రామస్వామి యాదవ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (తరణం ప్రతినిధి):జాతీయ విజ్ఞానశాస్త్ర (సైన్స్ డే) దినోత్సవాన్ని పురస్కరించుకుని భేల్ టౌన్ షిప్ లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యవంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య వెంకటయ్య (భౌతికశాస్త్రం, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం) విచ్చేసి భారతరత్న సర్ సివి రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖిత్ అంజూమ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి ఆచార్య వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..సైన్స్ మన దైనందిన జీవితంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేము. ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది, నడిపిస్తున్నది సేన్సే" అని అన్నారు. సైన్స్ ప్రజలకోసం, దేశ ప్రగతికోసం. ఈ సైన్స్ డే ప్రధాన ఉద్దేశ్యం రోజువారీ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత, దాని ఉపయోగాలను ప్రజలలో అవగాహన పెంచడం కోసం, సాంకేతిక విద్యా నైపుణ్యాల వృద్ధి, భవిష్యత్తులో సైన్స్ పరంగా సాధించవలసిన ప్రగతి విషయంలో విద్యార్థులను, యువతను ప్రోత్సాహించడం కోసం 'జాతీయ సైన్స్ దినోత్సవా'న్ని ఫిబ్రవరి 28, 1987 నుండి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహించు కుంటున్నాము. ఈ సంవత్సరం నినాదం 'వికసిత భారత్ కోసం దేశీయ సాంకేతిక పరిజ్ఞానాలు'. అనే నినాదంతో నిర్వహించుకుంటున్నాము. ఈ రోజునే నిర్వహిచుకోవడానికి ప్రధాన కారణం సర్ సీ.వీ. రామన్ పరిశోధన అయిన 'పారదర్శకంగా ఉన్న ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా కాంతి కిరణం ప్రసరించి నప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుందని తన పరిశోధనను ఆవిష్కరించిన రోజు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం సీ.వీ.రామన్ పరిశోధనకు మెచ్చి "నైట్ హుడ్" బిరుదుతో రామన్ ని గౌరవించింది. 1930లో రాయల్ స్వీడిష్ అకాడమీ భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రదానం చేసింది. భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న తొలి భారతీయుడు సర్ సీ.వీ. రామన్. వీరు చిన్న నాటి నుండి విజ్ఞాన శాస్త్ర విషయాలపై ఆసక్తిని చూపేవారు. రామన్ తండ్ర భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కావడంచేత మరింత కుతూహలాన్ని పెంచుకున్నారు. రామన్ 12వ యేట మెట్రిక్యులేషన్ పాసై, భౌతికశాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఆ తరువాత మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి భౌతికశాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించిన మొదటి వ్యక్తిగా నిలిచాడు అని వివరించారు.ఇంకా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భారత స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం 1954లో మనదేశంలో అత్యున్నత పురస్కారమైన భారతరత్న తో సర్ సివి రామన్ ను సత్కరించింది. ఆయన జీవితాంతం ప్రయోగాలతోనే గడిచింది. ఆయన భారతరత్న పురస్కారాన్ని స్వీకరించే కార్యక్రమంలో ప్రసంగిస్తూ 'విజ్ఞానశాస్త్ర సారాశం ప్రయోగశాలల పరికరాలతో వికసించదు. నిరంతరము పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి' అన్న మాటలు నేటికీ మనందరిని ఆలోచింపజేస్తాయి అని అన్నారు. ఆయన భౌతికశాస్త్రానికి విశేషమైన సేవలు అందించిన జాతి గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. ఆయన తన పరిశోధనలలో ఆనాటి స్వదేశీ పరికరాలతో కేవలం 200 రూపాయల ఖర్చుతో తన పరిశోధనలను ఆవిష్కరించిన గొప్ప మేధావి. మనదేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యతతో సైన్స్ పట్ల అవగాహన లేక మూఢ నమ్మకాలతో చేతబడి, భ్రూణహత్యలకు గురై ఆర్థిక నష్టముతో పాటు ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. కావున ప్రతి ఒక్కరూ సైన్స్ పట్ల అవగాహన పెంచడానికి, మూఢ నమ్మకాలను తగ్గించడానికి ప్రజలలో అవగాహన కలిగే విధంగా ఈరోజు దేశమంతట పాఠశాలలలో, కళాశాలలలో, విశ్వవిద్యాలయాలలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో మరింత వృద్ధిని సాధించడానికి పరిశోధనా రంగానికి మరిన్ని అధిక నిధులను కేటాయించి పెద్దపీట వేయాలని, అప్పుడే మనం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉంటామని అన్నారు. నేటి విద్యార్థులు సర్ సీ.వీ. రామన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సైన్స్ రంగంపట్ల మక్కువ పెంచుకొని పీ.జీ కోర్సులలో సైన్స్ రంగాన్ని ఎంచుకున్నట్లైతే జాతీయ, అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కావున ఈ రంగాన్ని ఎంచుకొని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి.జ్యోతి, సైన్స్ అధ్యాపకురాండ్రు డాక్టర్ సిహెచ్ వరలక్ష్మి, జ్యోతిర్మయి, డాక్టర్ సునీత, సైన్స్ అధ్యాపకుడు ఆర్ వి జి కృష్ణమోహన్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ విప్ ధిక్కరించిన కౌన్సిలర్లను అనర్హులుగా ప్రకటించాలి

## కలెక్టర్ కు వినతి

ఖానాపూర్ ఫిబ్రవరి 28(తరణం బ్యూరో) ఖానాపూర్ మున్సిపాలిటీలో జరిగిన ఛైర్మెన్ వైస్ చైర్మన్ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్లకు పార్టీ విప్ జారీ చేసిన అనంతరం వాళ్ళు కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్ అభ్యర్థికి మద్దతు ప్రకటించడం సిగ్గు చేటని మండల అధ్యక్షులు రాజ గంగన్న అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ విప్ ధిక్కరించి ఇతర పార్టీకి మద్దతు తెలిపిన కౌన్సిలర్లుఅనర్హులుగా ప్రకటించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశామని తెలిపారు త్వరలోనే ఈ విషయం పై న్యాయ స్థానాన్ని ఆశ్రయించి ఖచ్చితంగా అనర్హులుగా గుర్తించే వరకు పోరాటం చేస్తామని అన్నారుఇట్లాంటి నమ్మక ద్రోహులు ఏ పార్టీలో ఉన్న చెడ్డపేరు తేవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొక్కుల ప్రదీప్. శనిగరపు శ్రవణ్.సంద రాకేష్ . తదితరులు పాల్గొన్నారు.



# రాజూరాకు రెండుసార్లు అధికారం

## అప్పుడు ఎంపీపీ ఇప్పుడు మున్సిపాలిటీ



ఖానాపూర్ ఫిబ్రవరి 28(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామానికి రెండుసార్లు అధికార పీఠం దక్కింది గతంలో 2006 సంవత్సరంలో మండల పరిషత్ అధ్యక్షులుగా అప్పటి రాజురాఎంపిటిసి బండారు లావణ్య రవి కిదక్కగా ఇటీవల కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో ఖానాపూర్ పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన రాజురా గ్రామ నివాసి చిన్నం సత్యం ను పట్టణ మున్సిపాలిటీ చైర్మన్గా పదవి వరించింది మండలంలో రాజకీయపరంగా చైతన్య గ్రామాలుగా రాజురా మస్కాపూర్, బీర్నంది,సూర్జపూర్ దిలావర్పూర్, ఎల్లాపూర్ ,గ్రామాలు సాసిస్తయి ఈ దరిమెల రాజురా గ్రామవాసికి ఖానాపూర్ పట్టణంలో మొట్టమొదటి మున్సిపాలిటీ పరిధిలోలో రెండవ చైర్మన్ గా చిన్నం సత్యం ఎంపిక కావడం గమానార్హం ఏంపికపట్ల రాజురా సింగాపూర్ బావపూర్ (అర్) గ్రామస్తులు తోపాటు పలువురు పట్టణవాసులు కాంగ్రెస్ శ్రేణులు హార్షం వ్యక్తం చేశారు పట్టణంలో సత్యం వ్యాపార పరంగా స్థిర పడ్డారు 11వార్డ్ సభ్యులుగా ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికై నేడు ఏకంగా ఛైర్మెన్ స్థాయికి ఎదిగారు

# ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బోజ్జుపటేల్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



ఖానాపూర్ ఫిబ్రవరి 28(తరణం.బ్యూరో) ఖానాపూర్ నియోజకవర్గం లోనిఉట్నూర్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి 10.30 గంటలకు ఉట్నూరులోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులను పరామర్శించారు.అనంతరం వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. నార్మల్,సీజరిన్ ప్రసుతి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రి సమస్యలు తెలియజేస్తే ప్రభుత్వ పరంగా సదుపాయాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే బొజ్జుపటేల్ తెలిపారు అట్టడుగు వర్గాల నుంచి ఈ దశకు చేరిన ఎమ్మెల్యే బొచ్చు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా సాధారణ వ్యక్తిగా అన్నింటిలో పాల్గొనడం తనకు ఆనవాయితీగా మారింది ఎమ్మెల్యే తిరుపట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# రాజస్థాని మిత్రమండలి ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంభించిన..ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఆల్విన్ కాలనీ ఫేస్ 1 కాలనీ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో రాజస్థాని మిత్రమండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ..చలివేంద్రం ఏర్పాటు చేసి వేసవి తాపంను తగ్గిస్తూ, ప్రజల దాహం తీర్చినందుకు సహాయపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయనిహాప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈహాచలివేంద్రంపహాదాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని, బాటసారులు, వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని, ప్రజలందరూ ఉపయోగించుకోవాలని, చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచికార్యక్రమం అని వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని, అన్ని దానల కన్నా నీటి దానం చాల గొప్పదని పేర్కొన్నారు. వేసవి కాలంలో ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రలు ఏర్పాటు చేయడం మంచిహాకార్యక్రమం అనిహాన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్, కాశినాథ్ యాదవ్, చంద్రమోహన్ సాగర్, విద్యాసాగర్, సంపత్, యశ్వంత్, గిరిదారి లాల్, మనోహర్ లాల్, రాం ప్రసాద్, రామచంద్ర, రాజేష్, రాంనివాస్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు అన్నిచర్యలు

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్



నిర్మల్ ఫిబ్రవరి 28(తరణం బ్యూరో)ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాల, బాలికల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా బుధవారం మొదటి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 6999 మందికి గాను 6465 మంది హాజరయ్యారని, 534 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురామ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నిధులతో- వైసిపి సోకులా..

### కాదనే ధైర్యం, దమ్ము వైసీపీకి ఉంటే చర్చకు సిద్ధమా.
### భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం
### రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్.



నెల్లూరు ఫిబ్రవరి 28(తరణం బ్యూరో )దేశ సమగ్రాభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కేంద్రంలోని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, నిధుల కేటాయింపుతోనే ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని రాష్ట్ర ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప ,చేస్తున్నది ఏమీ లేదని భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పోరు బాటలో కార్యక్రమంలో భాగంగా తిరుపతి పార్లమెంటు జిల్లా గూడూరు నియోజకవర్గ చిలుకూరు మండలం నల్లయగారిపాలెం లో ప్రజా పోరు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి అధికారంలో లేకున్నా పేద, బడుగు, బలహీన వర్గాలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు, అలాగే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆర్థిక అభివృద్ధికి చేదోడుగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని వివరించారు. ప్రజలకు స్వచ్ఛభారత్ మిషన్ కింద పరిశుభ్రమైన వాతావరణం, అమృత్ పథకం కింద స్వచ్ఛమైన త్రాగునీరు, అందరికీ విద్యా, వైద్యం అందించడానికి ప్రధాని నిరంతరం కృషి చేస్తున్నారని తెలియజేశారు. స్వచ్ఛభారత్ కు ప్రత్యేక నిధులను కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పని చేసే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా మానసికంగా కుంగదీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ప్రతినెల జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నా , ప్రశ్నిస్తున్న కార్మికులను, ఉద్యోగులను అరెస్టులు చేసి, కేసులు పెట్టి వేధిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి దేశంలో మరెక్కడా లేనివిధంగా 26 లక్షల గృహాలను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే అవి కూడా తామే ఇస్తున్నామని చెప్పుకోవడం వైసిపి ప్రభుత్వానికి చెల్లిందని ఎద్దేవా చేశారు. నిరుపేదలకు ఐదు సంవత్సరాల వరకు ఇంటిలోని ప్రతి ఒక్కరికి ఐదు కేజీలు ఉచిత రేషన్ బియ్యం, అంత్యోదయ పథకం కింద 30 కేజీల బియ్యం, అమృత్ పథకం కింద 200 రూపాయలకే కొళాయి కనెక్షన్లు అందజేస్తున్నది కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఆయన వివరించారు. చివరికి మురికినీటి డ్రైనేజీలు ఏర్పాటుకు సైతం కేంద్రమే నిధులు కేటాయిస్తుందని, తిరుపతిలో మూడు పార్కుల ఏర్పాటుకు, రెండు ఇండోర్ స్టేడియంలో నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇస్తే అవి తమ లెక్కలో వేసుకుని గొప్పలు చెప్పుకుంటున్న ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. రామాపురం వద్ద సోలార్ ప్లాంట్ నిర్మాణానికి, వ్యర్థాల నుంచి ఎరువుల తయారీ కోసం డంపింగ్ యార్డ్ వద్ద పరిశ్రమ ఏర్పాటుకు, తిరుపతి ప్రజలకు, శ్రీ వారి భక్తులకు ఇబ్బందులు లేకుండా, ట్రాఫిక్ సమస్యలు రాకుండా గరుడ వారధి నిర్మాణానికి, పక్కా గృహాల నిర్మాణానికి మోడీ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ఆయన చెప్పారు. తిరుపతి నగరంలో ప్రజల కోసం బిజెపి ప్రభుత్వం నిధులను కేటాయిస్తే కనీసం ప్రధాని నరేంద్ర మోడీ పేరు కూడా లేకుండా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫోటోలతో ప్రచారం చేసుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ఏ అభివృద్ధి పనులు చేశారో , అందులో కేంద్ర ప్రభుత్వం నిధులు ఎంతో చెప్పే ధైర్యం వైసిపి ప్రజా ప్రతినిధులకు ఉందా అని ప్రశ్నించారు. అవసరమైతే దీనిపై బహిరంగ చర్చకు కూడా తాము సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ప్రకృతి వనరులను దోచేస్తూ, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, ప్రజలపై చెత్త పన్ను విధిస్తూ, విద్యుత్ చార్జీల ధరలు పెంచుతూ, నాలుగున్నర ఏళ్లలోనే ప్రజలకి ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్నది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు బిజెపికి అండగా నిలిస్తే వారి వెంట ఉండి, వారి సంక్షేమం - అభివృద్ధికి బిజెపి బాటలు వేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇందుకు అందరూ సహకరించాలని గిద్దలూరు మనోజ్ కుమార్ గారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా పోరు గూడూరు నియోజకవర్గ కన్వీనర్ బైరప్ప, కొ కన్వీనర్ ప్రకాష్ నాయుడు, భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అభిలాష్ రెడ్డి, చిలకూర మండల బిజెపి మండల నాయకులు ప్రవీణ్ రెడ్డి , పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిర్ణంది లో జాతీయ సైన్స్ దినోత్సవం



ఖానాపూర్ ఫిబ్రవరి 28(తరణం బ్యూరో)సర్ సి.వి.రామన్ ఎఫెక్ట్ కనుగొనబడిన రోజైన ఫిబ్రవరి 28 న ఖానాపూర్ మండలంలోని బీర్నది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు.పాత ఎల్లాపూర్ పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు ఏ. రమాదేవి సైన్స్ ప్రదర్శనలను ప్రారంభించారు.ఈ ప్రదర్శనలలోరైతు పొలంలో లేకున్నను విద్యుత్తు సరఫరా అయినప్పుడు దానంతట అదే, చివరి మడికి నీరు సమృద్ధిగా అందగానే ఆటోమేటిగ్గా ఆగిపోయే పరికరాన్ని సెన్సార్లను

ఉపయోగించి విద్యార్థులు తయారు చేశారు.వివిధ కోణాల వద్ద దర్పణాలను అమర్చినప్పుడు ఏర్పడే ప్రతిబింబాల సంఖ్యలో తేడాలను విద్యార్థులు చక్కగా ప్రయోగాన్ని రూపొందించి వివరించారు. కాగాదానంతట అదే మూసుకొని తెరుచుకొని స్మార్ట్ డస్ట్ బిన్ ప్రదర్శనను అందరు సందర్శకులు ప్రశంసించారు.సాధారణ నీటిలో చల్లని నీటిలో ఫెవికాల్ వేసినప్పుడు అడుగుభాగంకు చేరే సమయంలో తేడాలు అణువుల అమరిక మీద ఆధారపడి ఉంటాయని విద్యార్థులు ప్రయోగం ద్వారా వివరించారు. వీటితోపాటు విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. రకరకాల వంట పదార్థాలను తయారు చేసి సందర్శకులకు అందించారు. వాటిని భుజించిన ప్రజలు విద్యార్థులను అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట రమేష్ మంత్రి ప్రకాష్ సేకరించిన వివిధ దేశాల పోస్టల్ స్టాంపులు, పురాతన నాణెములు, వివిధ దేశాల కరెన్సీ నోట్లు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి శ్రమించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట రమేష్, ఉపాధ్యాయులు లక్ష్మీ వరప్రసాద్, అంబటి గంగన్న, మంత్రి ప్రకాష్, అచ్చ గంగన్న, సంగీత, రాజశేఖర్, ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ప్రశాంత్, సి.ఆర్.పి. వనిత, గ్రామపంచాయతీ కార్యదర్శి రమణ, మాజీ సర్పంచ్ చంద్రహాస్, వార్డు సభ్యులు మూల శ్రీధర్ గౌడ్, ఎస్.ఎం.సి. మాజీ చైర్మన్ భూమేశ్వర్, కట్కశీనివాస్, సుధాకర్, కరాటే మాస్టర్ మనోహర్, ఏ.ఎన్.ఎం. పద్మ, వారి సిబ్బంది,వాసు బు విద్యాలయం శ్రీనివాస్, వారి సిబ్బంది,ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి బడ్జెట్ అంచనా సమావేశం ,

## జిల్లా కలెక్టర్ ఆశిష్




నిర్మల్ ఫిబ్రవరి 28(తరణం బ్యూరో) నిర్మల్ పట్టణ అభివృద్ధికి అధికారులు, కౌన్సిలర్ లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 2023-24 బడ్జెట్, 2024-25 అంచనాలు సంబంధించి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్లు కలెక్టర్ కు విన్నవించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. వందశాతం ఇంటిపన్ను వసూలు చేయాలనీ, ఇందుకు కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. బడ్జెట్ కు సంబంధించి బల్దియా లో పని చేస్తున్న అధికారులు, కౌన్సిలర్ లు అందరూ అవగాహన కలిగి ఉండాలని, ఖర్చు చేసిన ప్రతి రూపాయి లెక్క పారదర్శకం గా ఉండాలని, ముఖ్యంగా అభివృద్ధి లో వెనుకబడిన ప్రాంతాలకు అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని సూచించారు. ప్రతి వార్డుల్లో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ప్రతిరోజూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో పట్టణంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల చౌరస్తా లో నిర్మించిన స్మశాన వాటికలో నీటి వసతి కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కమీషనర్ రాజు, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ కి ప్రాణం చంద్రబాబు నాయుడైతే- బి సీ లు శరీరం లాంటి వారు

### టీ డీ పీ అధికారంలోకి రాగానే బీ సీ లకు
### ప్రత్యేక చట్టం తెస్తాం
### టీ డీ పీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు
### చమర్తి జగన్ రాజు
### రాయచోటిలో జయహో బిసి
### నినాదంతో మార్మోగిన సభ ప్రాంగణం







అన్నమయ్య ఫిబ్రవరి 28( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోనిరాజు ఒలంపియాడ్ పాఠశాల ఆవరణంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సమర్థి జగన్మోహన్రాజు ఆధ్వర్యంలో జయహో బిసిసమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఈ సమావేశానికి రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బాలసుబ్రమణ్యంరాజంపేట పార్లమెంట్ పరిధిలోనిఏడు అసెంబ్లీ ఇన్చార్జులుఏడు అసెంబ్లీ ఇన్చార్జులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారుఏడు అసెంబ్లీ ఇన్చార్జులు ముఖ్య అతిథులుగా హాజరుఅయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదుఅయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలగా వైసిపి అరాచక పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు.త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ స్కిల్ గుర్తు కు ఓట్లు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించిన చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి నిచేయాల్సి న ఆవశ్యకతను ఎంతైనా ఉందన్నారు.జయహో బిసి సభకు హాజరైన బీసీ సోదరులను చూస్తుంటే తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలుస్తుందన్న నమ్మకం వస్తుందన్నారు.ఏ ప్రాంతంలో చూసిన బీసీలు 40% ఓట్లుఉండాయన్నారువైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచిఏ చిన్న గొడవలు జరిగిన బీసీలపైనే జరుగుతున్న విషయం ప్రతి ఒక్కరు గమనించాలన్నారుతమ ఓటు ద్వారా వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్ రాజు, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి బాలసుబ్రమణ్యం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి, పీలేరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ తంబళ్ల పల్లెఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వీన్ తాజ్, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీకుటుంబ సభ్యులు పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయహో తెలుగుదేశం పార్టీ బీసీ సదస్సును జయప్రదం చేశారు.ఈ కార్యక్రమం లో టిడి పి నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# గడిచిన ఐదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని వైసీపీ ప్రభుత్వం..

### నిరుపేదలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తా..
### మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి
### డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు ఫిబ్రవరి 28(తరణం బ్యూరో )వచ్చేది...తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని...నేను అధికారంలోకి రాగానే...43వేల ఇళ్లను నిరుపేదలకి ఇస్తానని మాజీమంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... నెల్లూరు నగరం 4,47వ డివిజన్లో ఆయన పర్యటించారు. ముందుగా... నారాయణకి తెలుగు తమ్ముళ్లు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్లోని అపార్ట్ మెంట్ తదితర ప్రాంతాల్లోని ఇంటింటికెళ్లి...తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేశారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ మీ ప్రభుత్వం ఉన్నప్పుడే టిడ్కో ఇళ్ల కోసం రూ. లక్ష కట్టాం...రూ. 50వేలు కట్టాం...రూ. 25వేలు కట్టాం సార్... కానీ ఇప్పటి వరకు మాకు ఇళ్లు ఇవ్వలేదని చెబుతున్నారన్నారు. గడిచిన ఐదేళ్లుగా పేదలకి ఇళ్లు ఇవ్వక పోవడం దారుణమన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే నెల్లూరు సిటీలో 43వేల ఇళ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. నిరుపేదలకి కావాల్సింది కూడు, గుడ్డ, నీడ అని తెలిపారు. అది తెలుగుదేశం ప్రభుత్వం చేసిందన్నారు. కానీ ఈ వైసీపీ ప్రభుత్వం దానిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. 2024లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. నేను రాగానే ఫస్ట్... నిరుపేదలందరికి 43వేలు ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా...నిరుపేదలందరూ ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అండగా నిలిచే విధంగా కృషి చేస్తానని చెప్పారు.

# వివాహ వేడుకలలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి ఫిబ్రవరి28 తరణం ప్రతినిధి రాయచోటి పట్టణం కొత్తపేట కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి అక్క కుమారుడి వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి.వైస్ ఎంపిపి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానము సేవల్లో ఎల్లప్పుడూ ముందువుంటాం

## డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌లి



రాయచోటి ఫిబ్రవరి 28 తరణం ప్రతినిధి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేషెంట్ కు ఏ పాజిటివ్ రక్తం అందజేత అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రక్కన సుండుపల్లె మండలం బెస్తపల్లె ఏరియా కీ చెందిన సనా అనే గర్భిణీ స్త్రీ కీ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న స్త్రీ కీ రక్తము అవసరం అని పేషంట్ కుటుంబ సభ్యులు బ్లడ్ మోటీవేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారిని సంప్రదించగా జాని అనే యువకుడు చే వెంటనే స్పందించి దీప బ్లడ్ బ్యాంక్ నందు ) రక్తము మున్నా అనే యువకీడే చే రక్తదానము చేయించిన హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ జన వికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారు మరీయు కమిటి సభ్యులు సంధర్, కరీముల్లా, ఆఫతాబ్,అబుజర్, సమీర్ తదితరులు పల్గొన్నారునేను పిలవగానే వచ్చి వెను వెంటనె స్వచ్ఛంద ముగా రక్తదానము చేసిన రియల్ హీరో మున్నా గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు

# పల్స్ పోలియో ఏర్పాట్లను తనిఖీ చేసిన డి.సి.డాక్టర్ లోకవర్ధన్



రాయచోటి ఫిబ్రవరి 28 తరణం ప్రతినిధి పల్స్ పోలియో ఏర్పాట్లను అన్నమయ్య జిల్లా ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్.డాక్టర్ లోకవర్ధన్ మండలం లోని చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మార్చి 3వ తేదీ ఆదివారం జాతీయ సామూహిక పోలియో చుక్కల కార్యక్రమం నేపథ్యంలో పి.హెచ్.సి.వైద్యులు ,సిబ్బంది, అనుబంధ శాఖల సిబ్బంది అందరూ పోలియో కార్యక్రమంలో అంకిత భావంతో పాల్గొని విజయవంతం చేయాలని ఆదేశించారు.5 సం లోపు ఏ ఒక్క బిడ్డ కూడా తప్పి పోకుండా ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు వేయాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాట్లు లో భాగంగా పి.హెచ్.సి పరిధిలో ఎన్ని బూత్ లు ఏర్పాటు చేశారు, మొబైల్ ఎన్ని,ట్రాన్సిట్ బూత్ లు ఎన్ని,5సం లోపు పిల్లలు ఎంతమంది ఉన్నారు,కార్యక్రమంలో పాల్గొను సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారా,మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారా,ప్రచార సామాగ్రి జిల్లా నుండి వచ్చిందా,బ్యానర్లు ప్రజలు ఎక్కువ మంది గుమిగూడి ఉండే చోట కనపడేలా కట్టాలని,పాఠశాల లో ప్రతీ రోజు ఉదయం ప్రార్థన సమయంలో పిల్లలకు ఆదివారం పోలియో చుక్కలు వారి ఇంటిలోని 5 సం లోపు పిల్లలకు వేయించాలి అని చెప్పాలన్నారు.శనివారం అన్ని సచివాలయం పరిధిలో ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో పోలియో చుక్కలపై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం పోలియో వ్యాక్సిన్ నిల్వ ఉంచు ఫ్రిడ్జ్ లను,వ్యాక్సిన్ క్యారీయేర్ లను పరిశీలించారు. మరియు ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డు లను అర్హులైన కుటుంబాలకు అందించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఫార్మాసిస్ట్ కరుణ,ఆరోగ్య పర్యవేక్షకులు భానుభి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# పేదలు, మధ్యతరగతి ప్రజల వివాహ, ఇతర శుభ కార్యక్రమాల సౌలభ్యం నిమిత్తమే టి టి డి కల్యాణ మండపం నిర్మాణం...

## ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి ఫిబ్రవరి 28 తరణం ప్రతినిధి పేదలు, మధ్యతరగతి ప్రజల వివాహ, ఇతర శుభ కార్యక్రమాల సౌలభ్యం నిమిత్తమే రాయచోటిలో టిటిడి కల్యాణ మండపంను అందుబాటులోకి తీసుకు వచ్చామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారం రాయచోటి పట్టణంలోని చిత్తూరు రహదారి మార్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కన రూ 3.85 కోట్ల నిధులతో నిర్మించిన టి టి డి కళ్యాణ మండపాన్ని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డిలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కన 1.65 ఎకరాల విస్తీణంలో రూ 3.85 కోట్ల నిధులతో టిటిడి కళ్యాణ మండపం అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు.ఫంక్షన్ హాల్, డైనింగ్ హాల్,8 వసతి గదులను అధునాతన వసతులతో , ఏ సి సౌకర్యంతో నిర్మించడం జరిగిందన్నారు. తక్కువ వ్యయంతో శుభ కార్యక్రమాలు నిర్వహించుకునే సౌకర్యం ఉందన్నారు.టి టి డి కళ్యాణ మండపం నకు నిధులు మంజూరు చేసి ,సహకరించిన సీఎం జగన్,ఎంపీ మిథున్, టి టి డి చైర్మన్ ,ఈ ఓ లకు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టి టి డి ఈఈ సుమతి, డిప్యూటీ ఈఈ నాగరాజు, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, జానం రవీంద్ర యాదవ్, షబ్బీర్, రౌనక్, ఫయాజ్ అహమ్మద్, రియాజ్, వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, జి ఎం డి ఇర్షాద్, నేలపాటి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, ఆసీఫ్ అలీ ఖాన్,మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్,హసన్ ఖాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, ముదిరాజ్ యువసేవ జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, జావీద్, అమీర్,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, డీసీసీబీ డైరెక్టర్ సేర్ వెంకట్రామి రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి,జె సి ఎస్ కో కన్వీనర్ అమర నాధ రెడ్డి, సర్పంచులు ఆంచల రామచంద్ర,నాగరాజు యాదవ్, పాల వెంకట రమణ నాయుడు,రఘునాథ రెడ్డి,దండు నాగభూషన్ రెడ్డి,ఎంపిటిసిలు భద్రయ్య, రఘు, కాకులపల్లె రమణా రెడ్డి, నాయకులు అన్నారెడ్డి, యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి,వసంత శ్రీనివాసులు రెడ్డి,శెట్టిపల్లె లక్ష్మీకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి,శివారెడ్డి, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ, వాలంటరీ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి .

## ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి ఫిబ్రవరి 28 తరణం ప్రతినిధి అభివృద్ధికి సోపానాలుగా గ్రామ సచివాలయలు నిలుస్తున్నాయని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు , ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలం మోటకట్ల గ్రామ సచివాలయ నూతన భవన ప్రారంభంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి,గొర్ల రమేష్ రెడ్డి,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,డీసీసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామి రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు,సర్పంచులు రాధిక అమరనాద రెడ్డి, మోహన్, ఎంపిటిసి వరలక్ష్మి, రమణా రెడ్డి స్థానిక నాయకులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ గదులను శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. భవన నిర్మాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసానిస్తోందన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది , వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో అమలవుచున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. నిర్దేశిత సమయం కన్నా ముందుగానే ప్రజలకు సేవలు అందుతున్నాయన్నారు.సచివాలయాల్లో జవాబుదారితనం, పారదర్శకంగా సేవలు అందుతున్నాయన్నారు.ప్రజల సమస్యలపై సచివాలయ అధికారులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. మారుమూల గ్రామాలలోని సచివాలయాలకు సైతం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ, అభివృద్ధి పథకాలును చేపట్టి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు.

# పల్స్ పోలియో ను విజయవంతం చేద్దాం.

## డాక్టర్ కిశోర్ రెడ్డి



రాయచోటి ఫిబ్రవరి28 తరణం ప్రతినిధి ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పి.జవహర్ బాబు ఆధ్వర్యంలో పల్స్ పోలియో బూత్ కోఆర్డినేటర్ల మీటింగు జరిగినది. ఈ పల్స్ పోలియో కార్యక్రమం గురించి వైద్యాధికారి మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా పల్స్ పోలియో జరగలేదని,03/03/2024 న జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో మీరందరూ భాగస్వాములు కావాలని 0 నుంచి 05 సంవత్సరాల లోపల పిల్లలు లందరికీ పోలియో చుక్కలు వేసి,పోలియో అంగవైకల్యం నుండి బిడ్డలను రక్షించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలలో మొదటి రోజు బూతు డే, మరియు 02 వ రోజు, 03 వ రోజు గృహ సందర్శనములు. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని ఉదయం 06 గంటలకు మొదలు పెట్టి సాయంత్రం 06 గంటలవరకు చేయాలని వైద్యాధికారి గారు ఆదేశించారు. మొదటిరోజు బూత్ డే కార్యక్రమంలో నలుగురు బూత్ మెంబర్లు ఉండాలని వారిలో మొదటి వ్యక్తి టాలీ శీట్ పూరించుటకు, రెండవ వ్యక్తి పోలియో చుక్కలను వేయుటకు మూడోవ్యక్తి పిల్లవానికి ఎడమ చిటికెన వేలికి చర్మం మరియు గోరు తగులునట్లు మార్క్ పెట్టుటకు, నాలుగో వ్యక్తి క్యూ లైన్ మరియు పిల్లలను పిలుచుకొని రావటం చెయ్యాలి. పల్స్ పోలియో రెండో రోజున నలుగురు బూతు మెంబర్లు రెండు టీములుగా విడిపోయి గృహ సందర్శనములు చేయాలి. రెండవ రోజుట్రాలీ సీట్లు ప్రకారము గృహ సర్వేలను నిర్వహించాలి. రెండు టీములు కలిపి ఉదాహరణ కు 100 సర్వే చేస్తే అందులో 10 గృహములు డోర్ లాక్డ్ ఉంటాయి. వాటిని కూడా గుర్తించి టాలీ సీట్లు పూరించాలి. పై కార్యక్రమాలలో నలుగురు బూతు మెంబర్లు బాధ్యత వహించి పల్స్ పోలియో విజయవంతం చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఎం.పి.హెచ్.ఈ.ఓ జి. జయరామయ్య, పీహెచ్ ఎన్. కే సుబ్బరత్నమ్మ హెల్త్ సూపర్వైజర్ యం.వెంకటేశ్వరరావు.లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ నిత్యపూజ స్వామి మహాశివరాత్రి పోస్టర్లు ఆవిష్కరణ



సిద్దవటం ఫిబ్రవరి 28(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి)లంకమల అభయారణంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్య స్వామి కోనలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రాలను సిద్దవటం మండల వైసీపీ ఇన్చార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి కడపలోని తమ కార్యలయం లోఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో మోహన్ రెడ్డి,చైర్మన్ కొండా రెడ్డి, సిబ్బంది చంద్ర,వైసీపీ పార్టీకి చెందిన వంతాటిపల్లి సర్పంచ్ ప్రతినిధి లక్ష్మీ రెడ్డి,చైతన్య, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**
**-వరుసగా 5వ ఏడాది మూడవ విడతగా కౌలు రైతులకు పిఎం కిసాన్ వైఎస్ఆర్ రైతు భరోసా సాయంతో పాటు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల రాయితీ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి**
**-జిల్లాలో 2,10,625 మంది రైతులకు గాను.**
**. రూ. 42.29 కోట్ల 'రైతు భరోసా సాయం'తో పాటు 41,828 మంది రైతులకు రూ.10.547 కోట్ల వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల రాయితీ మొత్తం జమ**



కడప, ఫిబ్రవరి 28 (తరణం బ్యూరో) : రైతు క్షేమంగా ఉంటేనే..రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటు పడుతోందని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి కౌలు రైతులకు పిఎం కిసాన్ వైఎస్ఆర్ రైతు భరోసా 5వ ఏడాది 3వ విడత ఆర్థిక సాయంతో పాటు, రబీ 2021-22 ఖరీఫ్ 2022 కు సంబంధించి వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల రాయితీ మొత్తాన్ని.. కంప్యూటర్ బటన్ నొక్కిరైతుల ఖాతాలకు నేరుగా బదిలీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు జేసీ గణేష్ కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఓబుల కొండారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో



కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు అతిధులతో కలిసి.. జిల్లాలో పిఎం కిసాన్ వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా వరుసగా 5వ ఏడాది 3వ విడతగా.. జిల్లాలో 2,10,625 మంది రైతులకు గాను.. రూ. 42,29,21,000 లతో పాటు 41,828 మంది రైతులకు రూ.10,54,76,311 ల మేరా వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల రాయితీ మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో రైతులకు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉ ంటుందని భావించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 5వ ఏడాది 3వ విడత వైఎస్సార్ రైతు భరోసా సాయాన్ని అందించడం ద్వారా.. వ్యవసాయంపై రైతుల్లో మరింత మక్కువ పెరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా కౌలు రైతులతో పాటు దేవదాయ, అటవీ భూములను సాగు చేస్తున్న వాస్తవ సాగుదారులకు కూడా వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం 2023%--%24 సీజన్‌కు సంబంధించి 3వ విడత పెట్టుబడి సాయాన్ని ఒకేసారి రైతులకు అందజేయడం అభినందనీయం అన్నారు.పంట హక్కు సాగు పత్రాలు పొందిన వారిలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారులు, దేవదాయ భూములను సాగు చేస్తున్న రైతులతో పాటు.. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతుల కుటుంబాలతో పాటు దేవదాయ, అటవీ భూమి సాగుదారులకు కూడా మూడు విడతల్లో రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే అందించడం ఆనందదాయక విషయం అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం.. రైతు భరోసా సాయాన్ని ప్రస్తుతం నిరాటంకంగా 5వ ఏడాది కూడా... రైతు భరోసా సాయం అందివ్వడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రకృతి వైపరీత్యాలకారణంగా దెబ్బతిన్న పంటలకు సంబందించిన నష్ట పరిహారాన్ని ఆ సీజన్ ముగిసేలోపే.. అందివ్వడం అనేది.. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధగా చెప్పవచ్చున్నారు.అర్హత ఉండీ వైఎస్ఆర్ రైతు భరోసా పథకం లబ్ది ఇంకను పొందని వారుంటే.. సంబందిత వార్డు లేదా గ్రామ వాలంటీర్లను, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను, మండల వ్యవసాయ అధికారిని గానీ సంప్రదించాలన్నారు. ఆర్బికెల్లో.. నిరంతరం రైతులకు సలహాలు సూచనలు అందేలా.. కాల్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉద్యానశాఖ డిడి రాజీవ్ మైఖేల్, వ్యవసాయశాఖ ఎడిలు అనుబంధ శాఖల అధికారులు, లబ్దిదారులయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాలసదన్ బాలికలకు బట్టల పంపిణీ

**పోతు గుంట రమేష్ నాయుడు రాజంపేట**



ఫిబ్రవరి 28 (తరణం ప్రతినిధి)రాజంపేటలోని బాలసదన్ లో నివసించే విద్యార్థినిలకు మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేయడం జరిగిందనీ విజన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సమాజంలో నిర్భాగ్యులైన వారికి చేయూతను అందించడం మానవతా స్వచ్ఛంద సంస్థ మంచి కార్యక్రమాలు రాజంపేటలో నిర్వహించడం చాలా మంచి శుభ పరిణామమని అన్నారు అలాగే గత కొన్ని సంవత్సరాలుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చనిపోయిన వారికి ఫ్రీజర్స్ ఉచితంగా అందజేయడమే కాకుండా వైకుంఠ రథం ద్వారా సేవలు చేస్తున్న మంచి సంస్థ మానవతా స్వచ్ఛంద సంస్థ వారన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, చైర్మన్ రమణారెడ్డి డైరెక్టర్స్ వేణుగోపాల్ నాయుడు, నందకిషోర్ ఐసిడిఎస్ అధికారులు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో బీజేపీ ప్రజాపోరు యాత్ర




ఒంటిమిట్ట ఫిబ్రవరి 28 తరణం విలేఖరి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు రాజంపేట అసెంబ్లీలో ప్రభుత్వ అధికార పార్టీ వైసీపీ అసమర్థ పాలనను ప్రశ్నిస్తూ.. ప్రజాపోరు యాత్రను బుధవారం ఒంటిమిట్టలో బిజెపి నేతలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువును బీటలువారేలా మార్చి ప్రజలకు సాగునీటికి తాగునీటికి కూడా కరువు ఏర్పడేలా చేసిన, వైసిపి ప్రభుత్వాన్ని బీజేపీ నాయకులు కస్తూరి శ్రీధర్ ప్రశ్నిస్తూ వెంటనే ఒంటిమిట్ట చెరువుకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని అభివృద్ధి చేయాలని గతంలో చెప్పినట్లు 100 కోట్ల నిధులను అత్యంత త్వరితగతిన విడుదల చేసి దేవాలయ అభివృద్ధిలో తమ నిజాయితీని నిరూపించుకోవాలని ధ్వజమెత్తారు. ఇప్పటికే జిల్లా కేంద్రం రాయచోటికి వెళ్లడం వల్ల రాజంపేట అసెంబ్లీ లోని ప్రజలు ఎంతో నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అందని ప్రతి ఒక్కరూ తమను సంప్రదించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ బాధ్యతని కస్తూరి శ్రీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు, పేరూరు కొండయ్య మండల ప్రధాన కార్యదర్శి, సుబ్బారెడ్డి, సుబ్బరామయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

**-జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**
**-13 యూనిట్లకుహూ.88.1 లక్షల మేర రాయితీలు మంజూరు**

కడప, ఫిబ్రవరి 28 (తరణం బ్యూరో): జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులకు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు డిఐఈపిసి సభ్యులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తోపాటు కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరచాలన్నారు. జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు సహకరించాలన్నారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు.



జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై విస్తృతంగా అవగాహన పెంపొందించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2020-23 ప్రకారం వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 10 యూనిట్లకు గాను రూ.79.90 లక్షలు, వడ్డీ రాయితీకి సంబంధించి 3 యూనిట్లకు గాను రూ.8.20 లక్షల చొప్పున మొత్తం 13 యూనిట్లకు గాను.. రూ.88.1 లక్షల రాయితీ మొత్తం విడుదలకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, జెడ్ఎం (టెక్నీకల్) శ్రీనివాస మూర్తి, ఐపివోలీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్, ఏపీఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్, లేబర్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ మైండ్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే

**విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఈఓ లు**

రాజంపేట.ఫిబ్రవరి.28 (తరణం ప్రతినిధి) విద్యార్థుల్లోని విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు ఉత్తమమైనటువంటి మార్గమే సైన్స్ ఫెయిర్ కార్యక్రమ%శీ% అని మండల విద్యాశాఖ అధికారులు రఘునాథ్ రాజు సుబ్బరాయుడు అన్నారు. బుధవారం రాజంపేట పట్టణంలోని ఫ్యూచర్ మైండ్ పాఠశాల కస్పాండెంట్ నందకిషోర్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు రఘునాథరాజు, సుబ్బరాయుడు పాల్గొని సైన్స్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫ్యూచర్ మైండ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం ఎం.ఈ.ఓ.లు మాట్లాడుతూ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28 రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకుగాను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లలో విద్యార్థి దశనుంచే సృజనాత్మక ఆలోచనలను వెలికి తీయడానికి సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతి సంవత్సరం పాఠశాల లో నిర్వహించడం ఎంతో అభినందించ దగ్గ విషయం అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభతో ఉత్తమ ప్రయోగాలు చేయడం ప్రశంసనీయ మన్నారు. అనంతరం ఫ్యూచర్ మైండ్ పాఠశాల కర్సపాండెంట్ నందకిషోర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరగడం జరుగుతుందన్నారు.1వ తరగతి నుంచి 9వ తరగతి వరకూ పిల్లలచేత పలు విషయాలపై విజ్ఞానం ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం



జరుగుతుందన్నారు. సైన్స్ అనేది విద్యార్థిని విద్యార్థులు లోని సృజనాత్మక శక్తిని వెలికితీస్తుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి విద్యార్థులతోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమములో మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, తుంగ రమణారెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు శివరామరాజు, వేణుగోపాల్ నాయుడు, అన్నమాచార్య ప్రొఫెసర్ డాక్టర్ కాశి గారి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనల పెంపుకు కృషి చేయాలి

**సమగ్ర శిక్ష పతకాధికారి**
**డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి.**




కడప ఫిబ్రవరి 28 (తరణం విలేకరి)భారత శాస్త్ర సాంకేతిక రంగానికి తన అసమాన ప్రతిభతో వన్నెతెచ్చిన సైన్స్ మేధావి సర్ సివి రామన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అట్లూరు మండలంలో మండల స్థాయి టియల్ఎమ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సమగ్ర శిక్ష పతక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రగతి సృజనాత్మక ఆలోచనలతో ముడిపడి ఉందన్నారు. తరగతి గదిలో పిల్లల ఆలోచనలు క్రమబద్ధతిలో సాగేందుకు క్రియాత్మక బోధన అవసరమన్నారు. ఉపాధ్యాయులు దిశా నిర్దేశం చేస్తూ విద్యార్థులను భాగస్వాములుగా చేసి నూతన ఆవిష్కరణలు గావించాలన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.